# బోధన ప్రణాళిక రచన

1. ప్రణాళికకు మార్గదర్శకత్వం వహించేవి?

జ. లక్ష్యాలు, స్పష్టీకరణలు

2. లక్ష్యం ఆధారంగా, విద్యార్థుల అభ్యాసన అనుభవాల ప్రాతిపదికగా, ఆశించిన ప్రవర్తనా మార్పులకు దోహదపడే పథకాన్ని ఏమంటారు?

జ. బోధనా ప్రణాళిక

3. ఓ విద్యా సంవత్సరం కోసం సిద్ధం చేసుకొన్న పథకాన్ని ఏమంటారు?

జ. వార్షిక ప్రణాళిక

4. పాఠశాలలో కార్యక్రమాలు సక్రమంగా జరపడానికి రూపొందించేది?

జ. వార్షిక ప్రణాళిక

5. విద్యా సంవత్సరంలో నిర్వహించే పాఠ్య, పాఠ్యేతర విషయాలు పొందుపరిచే ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

6. తరగతులు, విషయాల వారీగా చేపట్టవలసిన కార్యకలాపాల సమాచారం ఉండే ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

7. వార్షిక బోధనా ప్రణాళికను రూపొందించేటప్పుడు ఏ విషయాలను పరిగణనలోకి తీసుకుంటారు?

జ. 1. సంవత్సరంలో బోధించాల్సిన యూనిట్లు 2. యూనిట్లకు సంబంధించిన లక్ష్యాలు
3. విద్యాసంవత్సరంలో కేటాయించిన పీరియడ్లు(సాంఘిక అధ్యయనాల్లో)
4. బోధన కోసం వినియోగించేందుకు కావాల్సిన వనరులు 5. యూనిట్ పరీక్షల తేదీలు
6. సహపాఠ్య కార్యక్రమాలు, వాటి నిర్వహణ, తేదీలు, వివరాలు ఉండాలి.

8. ఓ విషయం అర్థం చెడకుండా మొదట చివరలు కలిగి పద్ధతి ప్రకారం విభజించి ఉండేది?

జ. యూనిట్

9. యూనిట్ ప్రణాళికలో ఏయే అంశాలు ఉండాలి?

జ. 1. లక్ష్యాలు, స్పష్టీకరణలు 2. యూనిట్ విశ్లేషణ–అంశాలు
3. బోధన–అభ్యసన కృత్యాలు 4. మూల్యాంకన పద్ధతులు

10. ఓ పీరియడ్‌లో బోధించాలని నిశ్చయించిన దాన్ని ఏమంటారు?

జ. పాఠ్య పథకం

11. తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఆచరణలో పెట్టే క్రియాత్మక పథకమే పాఠ్యపథకం అన్నది?
జ. ఎల్ బి స్టాండ్

12. తరగతిలో నిర్వహించే వివిధ రకాలైన బోధన అభ్యసన కార్యకలాపాల ద్వారా సాధించే ఫలితాలను, ఆ ఫలితం సాధనకు ఎన్నుకునే మార్గాలను, తదితరాలను విశదపరిచే ఓ ప్రయత్నమే పాఠ్య పథకం అన్నది?
జ. బోసింగ్

13. లక్ష్యాల వివరణ, విషయ సామాగ్రి ఎంపిక, కూర్పు పద్ధతి, విధానం నిశ్చయాలు కల్గినదే పాఠ్య పథకం అన్నది?
జ. బైనింగ్ అండ్ బైనింగ్

14. 'ఉపాధ్యాయుడు ముందుగానే పాఠ్యపథకాన్ని తయారు చేస్తాడు. కానీ దానికి బానిస కాదు. పాఠ్యపథకం రచనకు ఉపయోగించిన కాలమే ఉపాధ్యాయుడు తృప్తిగా సద్వినియోగం చేసిన కాలం అనడంలో అతిశయోక్తి లేదు' అన్నది?
జ. ఆర్ యస్. యల్. స్టీవెన్సన్

15. బోధనా లక్ష్యాల గురించి అవగాహన కలిగించేది?
జ. పాఠ్య పథకం

16. పాఠ్యాంశాన్ని క్రమపద్ధతిలో ప్రవేశపెట్టడానికి సూచనలిచ్చేది?
జ. పాఠ్య పథకం

17. విద్యార్థుల వైయుక్తిక బేధాలకు తగినట్లుగా కృత్యాలు సిద్ధం చేసుకోవడానికి సహాయపడేది?
జ. పాఠ్యపథకం

18. మనలో ఆత్మవిశ్వాసం పెరగడానికి, వృత్తిలో రాణించడానికి మార్గం సుగమం చేసేది?
జ. పాఠ్యపథకం

19. వివిధ పాఠ్యాంశాల ద్వారా విద్యార్థి పొందుతున్న జ్ఞానాన్ని, అభ్యసన అనుభవాలను, నైపుణ్యాలను ప్రస్తుత పాఠం అభ్యసన కోసం సమన్వయపరిచే వీలు కలిగించేది?
జ. పాఠ్యపథకం

20. విద్యార్థుల, ఉపాధ్యాయుల వైఖరులు, అభిరుచులు, నైపుణ్యాల ప్రగతికి దోహదపడేది?
జ. పాఠ్యపథకం

21. ప్రణాళికను రూపొందించడానికి పరిగణనలోనికి తీసుకునే అంశాలు?

జ. 1. ప్రణాళికా తీరు తెన్నులు 2. ప్రణాళిక అమలుకు కావాల్సిన వనరులు 3. ప్రణాళిక అమలుకు పట్టే కాలం

22. బోధనా ప్రణాళిక రచన దేనిని కేంద్రంగా తీసుకుంటుంది?

జ. తరగతిని

23. బోధన – అభ్యసన ప్రక్రియలకు ఆలవాలంగా ఉండేది ?

జ. బోధన ప్రణాళిక రచన

24. బోధనా ప్రణాళిక రచన అమలు ద్వారా దేనిలో మార్పులు ఆశించవచ్చు?

జ. అభ్యాసకుల ప్రవర్తనలో

25. ఆశించిన ప్రవర్తనా మార్పును అంచనా వేయడానికి దోహదపడేది?

జ. ప్రణాళిక

26. పాఠ్యపథకం రూపొందించడానికి ప్రధానమైన అంశాలు?

జ. 1. బోధనా లక్ష్యాలు, స్పష్టీకరణలు 2. బోధనా అభ్యసన కృత్యాలు 3. బోధనోపకరణాలు 4. మూల్యాంకన అంశాలు

27. విద్యార్థి లక్ష్యాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. 3 1. జ్ఞాన రంగం 2. భావావేశ రంగం 3. మనోచలనాత్మక రంగం

28. పూర్వం నేర్పిన పద్ధతులను, విధానాలను క్రమపద్ధతిలో ఏర్పరచుకునే రంగం?

జ. జ్ఞానాత్మక రంగం

29. రాయడం, చదవడం నుంచి క్లిష్టమైన ప్రయోగాలు చేయగల సామర్థ్యం ఏ లక్ష్యం?

జ. మనోచలనాత్మక రంగం

30. ప్రస్తుతం విద్యా కళాశాలలో పాఠ్య పథకం సిద్ధం చేయడానికి ఎవరి సోపానాలు ఉపయోగంలో ఉన్నాయి?

జ. హెర్బర్ట్

31. హెర్బర్ట్ సోపానాలనేమంటారు?

జ. హెర్బర్షియన్ సోపానాలు

32. పాఠ్య పథకంలోని సోపానాలు?

జ. 1. ప్రవేశం 2. ప్రదర్శన 3. పునర్విమర్శ 4. గైహికం, నియోజనం

33. పూర్వజ్ఞాన పరిశీలన, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన అనేవి పాఠ్యపథకంలోని ఏ సోపానంలోనివి?

జ. ప్రవేశం

34. ప్రదర్శన, సామాన్యీకరణ, పాఠ్యపథకంలోని ఏ భాగంలోనివి?

జ. ప్రదర్శన

35. పాఠ్యపథకంలో చివరి సోపానం?

జ. గృహకం లేదా నియోజనం

36. పాఠాన్ని అర్థం చేసుకోవడానికి విద్యార్థులు సిద్ధం కావడానికి తోడ్పడేది?

జ. ఉన్ముఖీకరణ

37. విద్యార్థులను పాఠ్యాంశం పట్ల సిద్ధం చేయడం అనేది ఏ సోపానంలో జరుగుతుంది?

జ. ప్రవేశం

38. దేని ద్వారా విద్యార్థులను మానసికంగా పాఠంలోకి ఆహ్వానించాలి?

జ. ఉన్ముఖీకరణ ప్రక్రియ ద్వారా

39. శీర్షికా ప్రకటన పాఠ్య పథకంలోని ఏ సోపానంలో జరుగుతుంది?

జ. ప్రవేశం

40. పాఠం బోధనలో అతి ముఖ్యమైన ప్రక్రియ?

జ. ప్రదర్శన

41. పాఠ్య పథకంలో రెండో సోపానం?

జ. ప్రదర్శన

42. పాఠ్యపథకంలో బోధనోపకరణాలు, పాటించాల్సిన మెలకువలు, అనుసరించాల్సిన పద్ధతులు ఏ సోపానంలో వినియోగిస్తారు?

జ. ప్రదర్శన

43. పాఠం విజయవంతం కావడానికి ప్రధానమైన దశ?

జ. ప్రదర్శన

44. పాఠ్య పథకంలోని ఏ సోపానంలో విద్యార్థులు పొందిన అవగాహనలను సమీక్షించి, సామాన్యీకరించడం, క్రోడీకరించడం జరుగుతుంది?

జ. సామాన్యీకరణం(ప్రదర్శన)

45. విద్యార్థి అవగాహన చేసుకొనే మొత్తం అంశాలను పరిగణలోనికి తీసుకునే దశ?

జ. పునర్విమర్శ

46. విద్యార్థులు పొందిన అవగాహనలను ఉపాధ్యాయులుగా మనం అంచనా వేయడమే?

జ. గృహకం

47. గృహకం (ఇంటిపని) ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. 1. పాఠంలో భాగంగా పునర్విమర్శ కాగానే ఇంటిపని చేపట్టడం, సాధింపచేయడం

2. విద్యార్థికి ఇంటిపనిలో భాగంగా కొన్ని అంశాలు ఇవ్వడం

48. లక్ష్యాల ఆధారంగా ఉండేవి?

జ. స్పష్టీకరణలు

49. విద్యార్థి విరామకాలం సద్వినియోగానికి ఇచ్చే గృహకానికి ఎంతో ఉపయోగమైంది?

జ. నల్లబల్ల

50. బోధన అభ్యసనకు ఉపకరణాలు అన్నింటికి కేంద్రంగా ఉండేది?

జ. నల్లబల్ల

51. మూల్యాంకనం నిరంతరం సమగ్రంగా ఉండాలని చెప్పిన కమిటీ?

జ. 1986 భారత జాతీయ విద్యావిధానం

52. పాఠ్యాంశ బోధనలో భాగంగా నల్లబల్లపై రాసే అంశాలు?

జ. శీర్షికా ప్రకటన, ముఖ్యమైన అంశాలు, గృహకం

53. పాఠం బోధనలో ఉన్ముఖీకరణ నుంచి గృహకం వరకు బోధనతోపాటు దేనిని కొనసాగించాలి?

జ. మూల్యాంకనం

54. బోధన- అభ్యసనాన్ని మెరుగుపరచడంలో ప్రధానమైన పాత్ర వహించేది?

జ.. మూల్యాంకనం

55. వివిధ జ్ఞానేంద్రియాలు గ్రహించిన విషయాన్ని శాతాలతో అంచనావేసిన విద్యావేత్త?

జ. కొబన్

56. విద్యావేత్త కొబన్ పరిశీలన ప్రయోగ ఫలితాల ప్రకారం చూడడం ద్వారా ఎంత శాతం అభ్యసనం జరుగుతుంది?

జ. 83 శాతం    చర్మ స్పర్శ ద్వారా 1.5 శాతం    రుచి(నాలుక) ద్వారా 1శాతం

57. వినడం ద్వారా ?

జ. 11 శాతం

58. కొబన్ పరిశీలన, ప్రయోగ ఫలితాల ప్రకారం వాసన చూడడం ద్వారా ఎంత శాతం అభ్యసనం జరుగుతుంది?

జ. 3.5 శాతం

59. ప్రణాళికాబద్ధమైన అభ్యసన దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. అనుభవాలపై

60. విద్యార్థి, పరిసరాల మధ్య అభ్యసన పరిస్థితుల మధ్య జరిగే సంబంధాల ప్రతిఫలమే?

జ. అభ్యసన అనుభవాలు?

61. ప్రకృతే నిజమైన పాఠశాల అని, అనుభవాలే సాధనాలని, వాటి ద్వారా వచ్చిన మార్పే అసలైన విద్య అని అభిప్రాయపడిన వారు?

జ. ప్రకృతివాదులైన రూసో, హెర్బర్ట్, స్పెన్సర్

62. అభ్యసన అనుభవాలు ఎన్ని రకాలు?

జ. 3 1. ప్రత్యక్ష అనుభవాలు 2. ఆపాదిత లేదా ప్రకల్పిత లేదా ప్రతినిధిత్వ అనుభవాలు 3. పరోక్ష అనుభవాలు

63. అభ్యాసకుడు స్వయంగా కృత్యాల్లో నిమగ్నుడై నిర్వహించడం ద్వారా నేరుగా అనుభవాన్ని పొందే అనుభవం?

జ. ప్రత్యక్ష అనుభవాలు

64. ప్రత్యక్ష అనుభవాలకు ఉదాహరణలు?

జ. సామాజిక సర్వేలు నిర్వహించడం, నమూనాలు చేయడం ప్రపంచ, దేశ, రాష్ట్ర పటాలను గీయడం, ప్రత్యామ్నాయ పరికరాలను రూపొందించడం, వివిధ కృత్యాల్లో పాల్గొనడం, క్షేత్ర పర్యటనలు చేయడం, నాటకీకరణం, ప్రదర్శనలు నిర్వహించడం, ప్రాజెక్టులు, కర్మాగారాలు దర్శించడం, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాన్ని దర్శించడం

65. విద్య అంతటికి మూలాధారమైంది?

జ. అనుభవం

66. ప్రత్యక్ష అనుభవం విద్యార్థుల్లో జ్ఞానం, అవగాహనలతో పాటు దేన్ని కూడా పెంపొందిస్తుంది?

జ. నైపుణ్యాలు

67. జీవితంలో స్వయంగా చేసి తెలుసుకోవడం వల్ల ఎక్కువ వికాసం, అలవాటు, సామర్థ్యం కలుగుతాయి. భావాలను మాటల ద్వారా తెలుసుకోవడం కంటే, అనుభవం ద్వారా తెలుసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉందని చెప్పిన ప్రసిద్ధ విద్యావేత్త(1826లో)?

జ. ఫ్రోబెల్

68. మన విద్యా విధానంలో దేనికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు?

జ. పని అనుభవానికి

69. ప్రత్యక్ష అనుభవాల ద్వారా సాధ్యపడనప్పుడు ఉపయోగపడేది?

జ. కల్పిత అనుభవం లేదా ప్రతినిధిత్వ అనుభవం

70. వాస్తవ విషయాన్ని సులువుగా అవగాహన చేసుకోవడానికి తోడ్పడేది?

జ. కల్పితానుభవం లేదా పతినిధత్వ అనుభవం

71. యదార్థ వస్తువు మరీ పెద్దదిగా లేదా మరీ చిన్నదిగా ఉన్నప్పుడు యథార్థ వస్తువు కంటే బోధనకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉండే వస్తువు?

జ. కల్పిత అనుభవం

72. నమూనాలకు మరో పేరు?

జ. ప్రతికృతాలు

73. మనం చూడని ప్రయోగం గురించి లేదా విషయం గురించి వాటిని పరిశీలించిన వ్యక్తి చెప్తే మనకు లభించే అనుభవం?

జ. పరోక్ష అనుభవం

74. పరోక్ష అనుభవాలను ఉదాహరణ?

జ. రేడియో ద్వారా గాంధీ, నెహ్రూ మొదలైన వారి సంభాషణల ఉపన్యాసాలు వినడం, పుస్తకాలు, పత్రికలు, మేగజీన్ మొదలైన వాటి ద్వారా తెలుసుకోవడం టీవీలు ఫిల్ములు, కంప్యూటర్లు, టేప్‌రికార్డర్.

75. ప్రాథమిక, మాధ్యమిక స్థాయిల్లో ఏ అనుభవాలు విద్యార్థికి కల్పించడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందుతారు?

జ. ప్రత్యక్ష అనుభవాలు

76. ఉన్నతస్థాయిలోని విద్యార్థికి ఏ అనుభవాలు కల్పిస్తే ఎక్కువ ప్రయోజనం ?

జ. అమూర్త అనుభవాలు

77. ప్రతి చర్య అంటే అర్థం?

జ. తన ప్రవర్తన

78. అభ్యసన అనుభవాలను పొందడంలో ముఖ్యమైంది?

జ. గృహం(ఇల్లు)

79. సమాజంలో అడుగుపెట్టడానికి అవసరమైన శిక్షణ అభ్యసన అనుభవాల ద్వారా మనకు అందించేది?

జ. గృహం

80. సామాజిక జీవనానికి ప్రాతిపదిక?

జ. ఇల్లు

SAKSHI